ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 07.02.2025 సమయం.13-10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ వర్గీకరణ ప్రక్రియన వలన ఎవరికీ అన్యాయం జరగదని ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ పేర్కొన్నారు.

2. దాదాపు ఐదేళ్ల తర్వాత భారతీయ రిజర్వు బ్యాంక్ కీలక వడ్డీ రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.5 శాతం నుండి 6.25 శాతానికి మార్పు చేసింది.

3. త్వరలో సేవ్ సింగరేణి ఉద్యమాన్ని చేపట్టనున్నట్లు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు , కొత్తగూడెం శాసన సభ్యుడు కూనంనేని సాంబశివరావు చెప్పారు.

4. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఉద్యాన పరిశోధనలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

**కాంగ్రెస్ సంపత్ కుమార్**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ వర్గీకరణ ద్వారా ఎవరికి అన్యాయం జరగదని ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణలో 5 శాతం రిజర్వేషన్ ఇచ్చింది. మాల కులం ఒక్కరికే కాదని గ్రూప్ 3 లో ఉన్న అన్ని కులాలకు వర్తిస్తుందని ఆయన వివరించారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డాక సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఏకసభ్య కమీషన్ నివేదిక ఆధారంగా ప్రభుత్వం మూడు గ్రూపులుగా విభజించిందని ఆయన వివరించారు. గ్రూప్ 1 లో 15 కులాలు, గ్రూప్ 2 లో 18 కులాలు , గ్రూప్ 3 లో 26 కులాలు ఉండగా , 33.96 శాతం మాత్రమే ఎస్సీ

జనాభాలో ఉన్నారని ఆయన వివరించారు. జస్టిస్ షమీమ్ అక్తర్ కమీషన్ కి 8 వేలకు పైగా విజ్ఞప్తులు వచ్చాయని సంపత్ కుమార్ తెలిపారు.

ఎస్.డి.పి

RBI MPC MEETING

దాదాపు ఐదేళ్ల తర్వాత భారతీయ రిజర్వు బ్యాంక్ కీలక వడ్డీ రేటు 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.5 శాతం నుండి 6.25 శాతానికి మార్పు చేసింది. ఈ అంశంపై జరిగిన ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) సమావేశం నిర్ణయాన్ని రిజర్వు బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్ర ఈరోజు ముంబైలో ప్రకటించారు. ఫలితంగా స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ రేటు 6 శాతంగా , మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటి ఎంఎస్ఎఫ్ రేటు , బ్యాంకు రేటు 6.5 శాతంగా నిర్ణయించారు. కాగా మూడు రోజుల ఈఎంపీసీ సమావేశం బుధవారం రోజు ముంబైలో ప్రారంభమైంది.

ఎన్.ఎస్.డి

**<u>డయేరియా వ్యాప్తి</u>**

మంచిర్యాల జిల్లా చెన్నూర్ లో డయేరియా వ్యాప్తిని అరికట్టడానికి తగు చర్యలు తీసుకుంటున్నట్లు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తెలిపారు. చెన్నూరు లో డయేరియా వ్యాప్తి నేపథ్యంలో చెన్నూర్ ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని సందర్శించి రోగులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. మున్సిపాలిటీలో తాగు నీరు సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశించారు. బోనాల జాతరతో నీళ్లు కలుషితం కావడంతో జాతరకు హాజరైన వారికి వాంతులు విరేచనాలతో బాధ పడుతున్నారు అన్నారు.

PTC, మంచిర్యాల

**KUNAMANENI ON SINGARENI**

త్వరలో సేవ్ సింగరేణి ఉద్యమాన్ని చేపట్టనున్నట్లు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు, కొత్తగూడెం శాసన సభ్యుడు కూనంనేని సాంబశివరావు చెప్పారు. ఆయన నిన్న కొత్తగూడెంలో విలేకరులతో మాట్లాడుతూ.... సింగరేణి పరిధిలోని గనులను కేంద్ర ప్రభుత్వం వేలంలో ప్రైవేటు సంస్థలకు కట్టబెడుతోందని..... దీన్ని అడ్డుకోకుండా యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాల్లో ప్రాజెక్టులను అన్వేషించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. కొత్తగా ఏర్పాటు కానున్న పూసపల్లి, వీకే 7 గని లో బొగ్గు ఉత్పత్తి పనులను ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టడం తగదని ఆయన అన్నారు.

DESK

**RS MOOSI RIVER**

మూసీ నది పునరుజ్జీవన పథకం కోసం కేంద్ర ప్రభుత్వం నిధులను కేటాయించాలని కాంగ్రెసు సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ డిమాండు చేశారు. రాజ్యసభ జీరో అవర్ లో అనిల్ కుమార్ యాదవ్ ఈ అంశాన్ని లేవనెత్తుతూ, మూసీనది హైదరాబాద్ జనజీవనానికి మూలాధారమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్టు విషయమై పలు సార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టు అమలు కోసం కేంద్ర ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలని అనిల్ కుమార్ యాదవ్ కోరారు.

------ MSL

**సౌండ్ బైట్ ... రాజన్న సిరిసిల్ల జిల్లా**

రాజన్న సిరిసిల్లా జిల్లాలో ట్రాన్స్ జెండర్స్ , దివ్యాంగులకు ఉపాధి కల్పించేందుకు జిల్లా అధికారులు పెట్రోల్ బంక్ ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా నేతృత్వంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ పెట్రోల్ బంక్ విజయవంతంగా నిర్వహిస్తున్నారు. జిల్లా మహిళా, శిశు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ అధికారి లక్ష్మి రాజం , పెట్రోల్ బంక్ ద్వారా ఉపాధి పొందుతున్న దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్స్ తమ అభిప్రాయాలను ఆకాశవాణికి వివరించారు.

**బైట్**

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**EPFO**

ఉద్యోగుల ప్రావిడెంట్ సంస్థ ఈపీఎఫ్ వో 2024-25 ఆర్థిక సంవత్సరంలో 5 కోట్ల క్లైయిమ్ సెటిల్ మెంట్లను అధిగమించి ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించింది. ఈ విషయాన్ని కార్మిక ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్సుక్ మాండవీయ నిన్న ప్రకటించారు. కాగా గతేడాది సెటిల్ చేసిన క్లైమ్ ల కంటే ఈసారి 4.45 కోట్ల క్లైమ్ లు అధికమయ్యాయని పేర్కొన్నారు.

NSD

**RAJANARASIMHA ON SC**

ఎస్సీ వర్గీకరణ అమలుకు న్యాయపరమైన అడ్డంకులు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చెప్పారు. మాదిగ , మాదిగ ఉపకులాలకు చెందిన పలువురు నేతలు నిన్న హైదరాబాద్‌లో మంత్రిని కలిసి వర్గీకరణపై కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాజనరసింహ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్టుదల వల్లే వర్గీకరణ సాధ్యమవుతోందని.... వర్గీకరణ జరగడం ఇష్టం లేని కొందరు దీన్ని జీర్ణించుకోలేకపోతున్నారని, ఎట్టి పరిస్థితుల్లో ఎస్సీ వర్గీకరణ చేసి తీరుతామని ఆయన చెప్పారు.

పీటీసీ సంగారెడ్డి

**BIRD FLU KAMAREDDY**

మహారాష్ట్రలోని లాతూర్‌లో బర్డ్ ఫ్లూ ప్రబలినందున కామారెడ్డి జిల్లాలోని కోళ్ళ పెంపకందారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. ఈ మేరకు కోళ్లలో వచ్చే వివిధ వ్యాధులు, AVN ఇన్ఫ్లూయేంజాపై పౌల్ట్రీ రైతులు, పశుసంవర్ధక శాఖ సిబ్బందికి నిన్న అవగాహన సదస్సు నిర్వహించారు.

PTC – కామారెడ్డి

**TUMMALA NAGESWARA RAO**

మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఉద్యాన పరిశోధనలు పెరగాల్సిన అవసరం ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శాస్త్రవేత్తలు , అధికారులు రైతులకు అండగా ఉండి కూరగాయలు , పండ్ల తోటలు , పామాయిల్ సాగును ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. ఆయన నిన్న హైదరాబాద్‌లో కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయ లోగో , క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కాగా , నేలలోని పోషకాలను సెన్సర్ సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించేందుకు వ్యవసాయ విశ్వవిద్యాలయం , హైదరాబాద్‌కు చెందిన ఇండోక్లైమేట్ సైన్స్ సంస్థతో నిన్న అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.

DESK

**HC ON KTR ARREST**

మేడిగడ్డ బ్యారేజిని అనుమతులు లేకుండా డ్రోన్ కెమెరాతో వీడియో చిత్రీకరించారనే కేసులో ఈనెల 12వ తేదీ వరకు బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావును అరెస్టు చేయవద్దని హైకోర్టు పోలీసులను ఆదేశించింది. ట్రయల్ కోర్టులో హాజరు నుంచి కూడా మినహాయింపు ఇచ్చింది. గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగిస్తూ తారక రామారావుతో పాటు గండ్ర వెంకటరమణారెడ్డి , బాల్క సుమన్‌లకు ఊరటనిచ్చింది. కేసులో కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించింది.

DESK

**ఆసిఫాబాద్ ఫారెస్ట్**

వన్యప్రాణులను వేటాడుతున్నారన్న అనుమానంతో అటవీ శాఖ అధికారులు కొంత మంది వేటగాళ్లను నిర్బంధించడాన్ని ఆసిఫాబాద్ జిల్లా, సిర్పూర్ సీనియర్ సివిల్ జడ్జీ అజయ్ ఉల్లం

తప్పుపట్టారు. వారిని వెంటనే స్వస్థలాలకు పంపాలని తీర్పిచ్చారు. నేరం రుజువు కాక మునుపే వ్యక్తులను నిర్బంధించడం చట్టరిత్యా నేరమని , భవిష్యత్తులో మరోసారి ఇలాంటివి జరిగితే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని న్యాయమూర్తి తెలిపారు.

పిటిసి, ఆసిఫాబాద్

**WNP REVENUE MELA**

రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీల పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చెప్పంటింది.ఇందులో భాగంగా వనపర్తి జిల్లా లోని వనపర్తి , ఆమరచింత, పెబ్బేరు, కొత్తకోట, ఆత్మకూరు మున్సిపాలిటీ కార్యాలయాలలో నిన్న మొదటిసారి రెవెన్యూ మేళా కార్యక్రమం ప్రారంభిచారు.

PTC, WNP

**UGC MARGADARSAKALU MEDHAVULU**

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ విడుదల చేసిన నూతన మార్గదర్శకాలు దేశ సమాఖ్య వ్యవస్థను దెబ్బతీసేలా ఉన్నాయని మేధావులు ఆందోళన వ్యక్తంచేశారు. రాష్ట్ర విద్యా కమిషన్ నేతృత్వంలో 'యూనివర్సిటీ రెగ్యులేషన్స్– రాష్ట్ర యూనివర్సిటీల్లో జోక్యం' అనే అంశంపై నిన్న హైదరాబాద్‌లో నిర్వహించిన సదస్సులో విద్యాకమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి , ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం , జస్టిస్ సుదర్శన్‌రెడ్డి , తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలు వెల్లడించారు.

DESK

**KODANDA REDDY**

రైతుల సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన కోదండరెడ్డి అన్నారు. ఆయన నిన్న సుర్యాపేట జిల్లా పెనపహాడ్ మండలం ,

పొట్లపహాడ్ గ్రామంలో పర్యటించారు. కల్తీ విత్తనాలతో దెబ్బతిన్న గ్రామానికి చెందిన రైతు గజ్జి వెంకన్నకు చెందిన ఆరు ఎకరాల పొలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

DESK